క్లుప్తంగా

వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలకు రాట ముహూర్తం

కపిలేశ్వరపురం: అంగరలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి కల్యాణ ఉత్సవాలకు గురువారం పందిరిరాట ముహూర్తం చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్తా సూర్యనారాయణ, ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, ఇతర గ్రామ ప్రజాప్రతినిధులు సమక్షంలో ఎమ్మెల్సీ తోట తనయుడు, వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ ముహూర్త పూజలు చేశారు. ఈ నెల 19 నుంచి ఉత్సవాలు ప్రారంభంకానున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట కుటుంబ సభ్యులు

కపిలేశ్వరపురం (మండపేట): అర్తమూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి స్వామిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సతీమణి సూర్యకుమారి, తనయుడు పృథ్వీరాజ్ దర్శించుకున్నారు. వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. శ్రీవారి భక్తమండలి చైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా సాగాయి. స్వామిని దర్శించుకున్న వారిలో గొలుగూరి విజయభాస్కరరెడ్డి, నియోజకవర్గంలోని ప్రముఖులు ఉన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవం



పసలపూడిలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార పక్షోత్సవ ర్యాలీ

రాయవరం: పసలపూడిలో గురువారం పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలసి పౌష్టికాహార ప్రాధాన్యతను తెలిపే నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు దొమ్మేటి ఆదిలక్ష్మి, టి.భారతి, సత్యప్రభ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 'వాడ్రేవు'



వాడ్రేవు సుబ్రహ్మణ్య శ్రీనివాస్

రామచంద్రపురం రూరల్: మండలంలోని తాళ్లపొలం శివారు నవరత్నాలగరువు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వాడ్రేవు సుబ్రహ్మణ్య శ్రీనివాస్ కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎం గిరిప్రసాద్‌ల నుంచి నియామక పత్రం అందుకున్నట్లు శ్రీనివాస్ గురువారం విలేకరులకు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కృష్ణయ్య, గిరిప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. శ్రీనివాస్ నియామకంపై నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, ఎంఈఓలు మానుపూడి శ్రీనివాస్, వాసంశెట్టి నాగేశ్వరి, సహచర ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు అభినందనలు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి



ద్రాక్షారామలో డస్ట్‌బిన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు

రామచంద్రపురం రూరల్: పారిశుధ్య నిర్వహణకు గ్రామస్తులు సహకరించాలని వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ గ్రామస్తులను కోరారు. మండలంలోని ద్రాక్షారామలో గురువారం గ్రామ ప్రజలకు డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ఎనలేని ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి అందజేస్తున్న రెండు డస్ట్ బిన్లలో ఒకదానిలో తడి చెత్త, ఒక దానిలో పొడి చెత్తగా వేరు చేసుకుని పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు అందజేయాలన్నారు. ఇంటి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, వార్డు సభ్యులు డేగల వెంకటరమణ, సాక్షి పద్మనాభం, పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్య సుబ్రహ్మణ్యం, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు చరిత్రాత్మక నిర్ణయం

- ఎమ్మెల్సీ త్రిమూర్తులు
- వేడుకగా ఆసరా, చేయూత చెక్కుల పంపిణీ
- చెల్లూరులో ఇళ్ల పట్టాల అందజేత



చెల్లూరులో మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ త్రిమూర్తులు తదితరులు

రాయవరం: నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్ల పథకం కింద ఇళ్ల పట్టాలు అందజేయడం చరిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండలంలోని చెల్లూరు, వెంటూరు గ్రామాల్లో గురువారం జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు పాలిక రాఘవ, వాసంశెట్టి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులు మాట్లాడుతూ కరోనా సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. పచ్చనేతలకు మాత్రం ప్రభుత్వంపై విషం చిమ్మడమే ఏకైక అజెండాగా పని చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలు పెత్తందార్లకు, పేదలకు మధ్య జరిగే యుద్ధమని, ఈ పోరులో పేదలంతా జగనన్నకు అండగా నిలవాలని కోరారు. జగనన్న మన కోసం 125 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందించారని, దానికి ప్రతిఫలంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి వైఎస్సార్ సీపీని బలపర్చాలన్నారు. వైఎస్సార్‌సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ కూడా మాట్లాడారు. అనంతరం చెల్లూరులో 538 మంది మహిళా శక్తి సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగో విడతగా నిధులు రూ.1,87,00,500, 252 మందికి వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.2,34,76,587ల చెక్కులను అందజేశారు. 1,073 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను ఎమ్మెల్సీ త్రిమూర్తులు, యువనేత పృథ్వీరాజ్ చేతుల మీదుగా అందజేశారు. రామచంద్రపురం–ముచ్చుమిల్లి ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ త్రిమూర్తులు భూమిపూజ చేశారు. వెంటూరులో జరిగిన సమావేశం అనంతరం 69 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ చేయూత పథకం కింద 393 మంది లబ్ధిదారులకు రూ.73,68,750లు, వైఎస్సార్ ఆసరా పథకం కింద 153 మహిళా శక్తి సంఘాలకు రూ.1,24,50,000ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు బుద్దాల రాంబాబు, నున్న కృష్ణప్రదీప్, వైస్ ఎంపీపీ గుబ్బల సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యులు పలివెల వెంకట ఆదిలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీరాములు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చోడె వెంకటరమణ, చింతా సుబ్బారెడ్డి, వాసంశెట్టి లోవరాజు, పార్టీ నేతలు చైతన్య రాజబాబు, పాలిక గోవిందు, పలివెల రామకృష్ణ, పిల్లి సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి రాధాకృష్ణ, చాపల అబ్బన్న, రెడ్డి జానకిరామయ్యచౌదరి, పంపన వెంకటేశ్వరరావు, వల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



తాపేశ్వరం సచివాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ తోట, పాపారాయుడు, వాసు, రాంబాబు

కపిలేశ్వరపురం (మండపేట): ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండపేట మండలంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన తాపేశ్వరం–1, తాపేశ్వరం –2 గ్రామ సచివాలయాల భవనాలను గురువారం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, జెడ్పీటీసీ కురుపూడి భవానిలతో కలిసి సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ పేదల సంక్షేమ కార్యకలాపాలకు ప్రభుత్వ భవనాలు దోహదపడతాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోనూ నూతన ప్రభుత్వ భవనాలను నిర్మించడం అభివృద్ధికి చిహ్నమన్నారు. కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మావతి సత్యవేణి, నాగిరెడ్డి రాంబాబు, గ్రంధి సూరిపండు, బూర చిన్న, లాజరు పాల్గొన్నారు.

పేదల ప్రయోజనాలే లక్ష్యంగా పాలన

అర్తమూరులో 372 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ



అర్తమూరులో ఇళ్ల పట్టాలను అందజేస్తున్న పృథ్వీరాజ్, అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి

కపిలేశ్వరపురం (మండపేట): పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొలుగూరి విజయభాస్కరరెడ్డి అన్నారు. అర్తమూరులో గురువారం 372 మందికి రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను వారి చేతుల మీదుగా అందజేశారు. పేదల సొంత ఇంటి కల నెరవేరిన నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌కు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు, సర్పంచ్ అన్నపూర్ణ, విజయభాస్కరరెడ్డి దంపతులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మండా సుమలత, మండా గోవిందరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, నల్లమిల్లి రాంబాబు, భూపతి రెడ్డి, కర్రి వీర్రెడ్డి, సందీప్‌రెడ్డి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా కృషి



ఏడిద గ్రామస్తులకు అభివృద్ధి వివరాలను చెబుతున్న ప్రజాప్రతినిధులు

కపిలేశ్వరపురం (మండపేట): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని మండపేట మండలం ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, జెడ్పీటీసీ కురుపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ రామిశెట్టి హరిబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పలివెల సుధాకర్ గ్రామస్తులను కోరారు. గ్రామవీధుల్లో గురువారం పార్టీ విధానాలను, చేసిన అభివృద్ధిని వివరిస్తూ పర్యటించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవతో గ్రామం విశేషంగా అభివృద్ధి అయ్యిందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కరుపూడి రాంబాబు, బేత వెంకటేశ్వరరావు, వల్లూరి రామకృష్ణ, ఉడతా ప్రభాకరరావు, ముగ్గల పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాల అందజేత



అట్టలు, పెన్నులు పంపిణీ చేస్తున్న దాత, ఉపాధ్యాయులు

కపిలేశ్వరపురం (మండపేట): మండలం ద్వారపూడిలోని బాలురు, బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 200 మంది పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి, సినీ హీరో రామ్‌చరణ్ అభిమాని గేదెల అశోక్ ఆర్థిక సాయంతో పరీక్షల అట్టలు, పెన్నులను అందజేశారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలకు అశోక్ చేతులు మీదుగా 20 కుర్చీలను బహూకరించారు. విద్యార్థులు, పాఠశాలపై అభిమానాన్ని చూపిన అశోక్‌ను బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం సబితాల సుబ్రహ్మణ్యం, స్టాఫ్ సెక్రటరీ గండి స్వామి ప్రసాద్ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో వస్త్ర సముదాయ జట్టుకూలి సంఘం నాయకులు కంచుమని కృష్ణ, ద్వారపూడి గ్రామ రామ్‌చరణ్ అభిమానులు పాల్గొన్నారు

వైఎస్సార్ సీపీలో వంద మంది చేరిక



మండపేటలో పార్టీలో చేరినవారితో ఎమ్మెల్సీ తోట, రాజుబాబు, శ్రీకృష్ణ, సత్యకృష్ణ

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా కమిటీ అధ్యక్షుడు చోడే సత్యకృష్ణ, పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి చోడే శ్రీకృష్ణల ఆధ్వర్యంలో గురువారం 100 మంది యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. జాన్సన్ ఫ్రెండ్స్ సర్కిల్‌కు చెందిన యువకులకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ పెంకె గంగాధర్ అభినందించారు. సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంను చేసుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. కార్యక్రమంలో గోరు అన్నవరం, పితాపురం సత్యనారాయణ, అధికారి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సమాజ ప్రగతికి సోపానం



కపిలేశ్వరపురంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

కపిలేశ్వరపురం: మహిళా సాధికారతే సమాజ ప్రగతికి సోపానమని ఎంపీడీఓ ఏవీవీఎస్ఆర్ఎస్ కొండలరావు, ఐసీడీఎస్ కపిలేశ్వరపురం సీడీపీఓ అధికారి గజలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సాలను పురస్కరించుకుని 'భేటీ బఛావో – భేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా సదస్సు నిర్వహించారు. ఎంపీడీఓ కొండలరావు, ఎంపీటీసీ గొల్లపల్లి సోనియా మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మరింత విస్తరింపజేయాలన్నారు. సీడీపీఓ గజలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక ఆరోగ్య కార్యక్రమాలను వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 లోని ప్రధానాంశాలతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో రాణించిన మహిళలు, చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వెలుగు శాఖ ప్రతినిధి శ్రీలత, మండల పరిషత్ ఏఓ ఎంవీఎం ప్రకాష్, అంగర, వాకతిప్ప పీహెచ్‌సీల ఎంపీహెచ్ఈఓలు జిత్తుక మల్లిఖార్జునుడు, పీడీడీ బిషప్, శ్రమ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగేశ్వరి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు పి.వెంకటలక్ష్మి, ఐ.మాణిక్యం, కార్యాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన



వెదురుమూడిలో రహదారి పనులకు కొబ్బరికాయ కొడుతున్న పృథ్వీరాజ్

కపిలేశ్వరపురం: మండలంలోని అచ్యుతాపురం, వెదురుమూడి గ్రామాల్లో పలు ఆలయాల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. అచ్యుతాపురం గ్రామం రామారావుపేటలో దుర్గాంబిక అమ్మవారి ఆలయం, వెదురుమూడిలో వేంకటేశ్వరస్వామి ఆలయంల నిర్మాణాలకు రూ.10 లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఆయా ఆలయాల నిర్మాణ పనులకు ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, మండల పరిషత్ విప్ పలివెల మధు, కాలేరు పీఏసీఎస్ చైర్మన్ చుండ్రు అమ్మన్న, వెదురుమూడి సర్పంచ్ చోడే రామతులసి, వైస్ ఎంపీపీ గుణ్ణం భానుప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో సక్కా సింహాచలం, తాతపూడి విజయ్ రెడ్డి రుద్రమూర్తి, చోడే సూరిబాబు, నానిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కపిలేశ్వరపురం మండలం వెదురుమూడి బీసీ ఏరియాలో రూ.20 లక్షలతో సీసీ రహదారి, డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎంపీపీ సత్యవేణి, ఇతర ప్రజాప్రతినిధులు, పృథ్వీరాజ్ శంకుస్థాపన చేశారు.

నేడు గొల్లపాలెంలో గడపగడపకూ..

కాజులూరు: మండలంలోని గొల్లపాలెంలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరిదేవి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నేత, గ్రామ మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు (ఎంపీ) పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకుడు చింతలపాటి శ్రీనివాస్ తదితరులు ఇంటింటా పర్యటించి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తారన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు గ్రామదేవత ధనమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించి పర్యటన ప్రారంభిస్తారని స్థానిక ప్రజలు, మండల గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

మహిళా హక్కులకు కేంద్రం భంగం

కె.గంగవరం: కేంద్ర ప్రభుత్వం మహిళా హక్కులతో పాటు రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తుందని ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు విజయ అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో బుధవారం 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా సమావేశం నిర్వహించారు. రామచంద్రపురం డివిజన్ పీఓడబ్ల్యూ నాయకురాలు గుర్రాల సత్యవేణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 2024లో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి 2029కి అమలు చేస్తామని మహిళల్ని మోసం చేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కల్పించాలి. గృహ హింసను అరికట్టాలని, కేంద్ర ప్రభుత్వం మహిళా హక్కులకు భంగం కలిగించకుండా పాలన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వి.శాంతి, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, జిల్లా అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు వెంటపల్లి భీమశంకర్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు బి.సిద్దు, ఏఐకేఎంఎస్ నాయకులు అంబటి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం



బ్రహ్మపురిలో ఆర్‌బీకేను ప్రారంభించిన రాజ్యసభ సభ్యుడు బోస్

కె.గంగవరం: గ్రామాల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మండలంలోని భట్లపాలిక, బ్రహ్మపురి, మసకపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించి రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయాలను బుధవారం బోస్ శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఓ పక్క గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే మరో పక్క గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే సంక్షేమం, అభివృద్ధి ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, సర్పంచ్‌లు సాగి వీరభద్రరాజు, పిల్లి అన్నపూర్ణ, యలమంచిలి పద్మావతి, ఎంపీటీసీ జిల్లెల బాలసుబ్రహ్మణ్యం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్‌లో మహిళలకు ఘన సత్కారం



రామచంద్రపురం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ భవాని తదితరులను సత్కరిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పఢావో కార్యక్రమంలో నిర్వహించారు. దీనిలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం, జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ అంబటి భవాని, డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఎస్.ప్రశాంతి, వెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారి పి.అలేఖ్య, న్యూలైఫ్ ఫౌండేషన్ ప్రతినిధి టి.కోటేశ్వర్మలను ఘనంగా సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ బాలికలను చదివించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, సమాజంలో మహిళల పాత్ర, ప్రాధాన్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్వీ రామచంద్రమూర్తి, మండల ప్రత్యేక అధికారి రాజు, ఐసీడీఎస్ రామచంద్రపురం సీడీపీఓ వీవీ వరాహలక్ష్మి, సూపర్వైజర్లు కె.నాగమణి, ఐ.కల్యాణి, సూర్యావతి, పార్వతి, చంద్రకళ, అంగన్‌వాడీలు, ఆశాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కిశోర బాలికలు పాల్గొన్నారు.

వల్లూరు అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌కు ఫర్నిచర్



ప్రీ స్కూల్‌కు సమకూర్చిన ఫర్నిచర్‌తో శ్రమప్రతినిధులు

కపిలేశ్వరపురం: వల్లూరులోని అంగన్‌వాడీ ప్రీస్కూల్‌కు ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సంస్థ, సన్ సంస్థ, క్రై సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రూ.3 లక్షలు విలువ చేసే ఆటవస్తువులు, ఫర్నిచర్‌ను అందజేశారు. సంస్థ ప్రతినిధులు యాళ్ల రమణ, నాగేశ్వరి గురువారం ప్రీస్కూల్‌లకు ఫర్నిచర్‌ను అందజేశారు. వారు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారుల మానసిక వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. ఆయా సంస్థలను సర్పంచ్ దాసి మీనాకుమారి, ఇతర ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ గెద్దం ప్రమీల, ప్రీ స్కూల్ టీచర్లు పెందుర్తి విజయకుమారి, ఎస్.లక్ష్మీ చిరంజీవి, ఎస్.యర్రాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నదురుబాదలో అభివృద్ధి పనులకు భూమిపూజ



నదురుబాదలో అభివృద్ధి పనుల భూమిపూజలో ప్రజాప్రతినిధులు

రాయవరం: నదురుబాదలో సర్పంచ్ చింతపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆదేశాలతో గ్రామంలో చేపట్టే డ్రైనేజీ పనులు, జల్లుకట్టు స్నానవాటిక, పైపులైన్ పనులకు భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.9.30లక్షలు, గడప గడపకూ మన ప్రభుత్వం గ్రాంటు రూ.20లక్షలు, ఆర్‌డబ్ల్యూఎస్ నిధులు రూ.3 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, స్థానిక నేతలు వుండవిల్లి శ్రీనివాసచౌదరి, మెర్ల రామ్‌ప్రసాద్‌చౌదరి, మిర్తిపాటి సత్యనారాయణ, బోడె ప్రసాద్, ఓదూరి సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి జార్జి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒనుగులమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

కాజులూరు: మండలంలోని మంజేరు, మొగలిపాలెం గ్రామాల సరిహద్దులో వెలసిన గ్రామ దేవత ఒనుగులమ్మ ఆలయంలో శుక్రవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. రెండు గ్రామాల సరిహద్దులో సుమారు మూడు వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఒనుగులమ్మ అమ్మవారికి ఇరు గ్రామాల పెద్దలు నూతన ఆలయాన్ని నిర్మించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన, మండప ఆరాధన, అగ్ని ప్రతిష్ఠాపన నీరాజన మంత్రపుష్పాలు తదితర పూజలు నిర్వహించి శనివారం ఉదయం తొమ్మిది గంటలకు మూలమంత్రహోమాలు చేపట్టి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.